**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 13 జనవరి, 2022.

**స్మార్ట్ టౌన్ షిప్‌లను ఆదాయ వనరుగా చూడరాదు**
**అందుబాటు ధరలు నిర్ణయించాలి**
**టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు తక్షణమే కేటాయించాలి**

జగనన్న స్మార్ట్ టౌన్ షిప్‌ల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం మధ్యతరగతి వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఆలోచన మంచిదే. కానీ దీనిని ఆదాయ వనరుగా ప్రభుత్వం పరిగణించరాదు. ప్రభుత్వం నిర్ణయించే ధరలు కొన్ని ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్నట్లు ప్రజలు భావిస్తున్నారు. కావున ప్రభుత్వం వీలైనంత తక్కువ ధరలలో మధ్య తరగతికి అందుబాటులో ఉంచాలి. నివాసయోగ్యంగా ఉండే ప్రాంతాలలో లేఅవుట్లు వేయాలి.

అదేవిధంగా నిర్ణీత కాలపరిమితిలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి అవసరమైన నిధులను ముందుగానే ప్రభుత్వం కేటాయించాలి. బిల్డింగ్ లైసెన్స్ ఫీజులలో రాయితీలు ఇవ్వాలి.

గతంలో వివిధ పథకాల్లో ప్రజలకు చేదు అనుభవాలు ఉన్నాయి. రాజీవ్ స్వగృహ పథకంలో డిపాజిట్లు వసూలు చేసి పథకాన్ని రద్దు చేసి కనీసం డిపాజిట్లు కూడా తిరిగి వెనక్కి ఇవ్వలేదు. హౌసింగ్ బోర్డు, పట్టణాభివృద్ధి సంస్థలు వేసిన ప్లాట్లు, హౌసింగ్ పథకాలు దశాబ్దాలు గడిచినా మౌలిక సదుపాయాలు కల్పించబడలేదు. మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసిన స్థలాలు వృధాగా పడి ఉన్నాయి. వీటన్నిటి దృష్ట్యా మౌలిక సదుపాయాలు సకాలంలో కల్పించాలి.

ఇప్పటికే పట్టణ ప్రజల కోసం ప్రభుత్వాలు నిర్మించిన టిడ్కో గృహాలు వేల సంఖ్యలో ఖాళీగా ఉన్నాయి. కొన్ని అసంపూర్తిగా మిగిలిపోయాయి. నిర్మాణాలు పూర్తి కాలేదు. ప్రభుత్వం వీటిపై దృష్టి పెట్టడం లేదు. కనీసం పూర్తయిన ఇళ్లను కూడా లబ్ధిదారులకు కేటాయించడం లేదు. పూర్తి అయిన ఇళ్లను తక్షణమే లబ్ధిదారులకు కేటాయించాలి. నిధులు కేటాయించి పూర్తిగాని ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసి వీలైనంత త్వరగా లబ్ధిదారులకు ఇవ్వాలని కోరుతున్నాం.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి